05ATP30_05ATP30.qxd 30-01-2025 PM 11:18 Page 1



# దేవుని పేరు చెప్పి మొత్తం నాకేశారు

- దేవాలయాల నిర్వహణపై జె.సి అసహనం
- ఆలయాల ఆస్తుల అన్యాక్రాంతంపై మండిపడిన జె.సి

తాడిపత్రిటౌన్, జనవరి 30 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

దేవుని పేరు చెప్పి మొత్తం నాకేశారని దేవాలయాల నిర్వహణపై మున్సిపల్‌చైర్మన్ జె.సిన్రప్రభాకర్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఆలయాల ఆస్తుల అన్యాక్రాంతంపై స్థానిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మండిపడ్డారు. తాడిపత్రి నియోజకవర్గంలోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ దేవాలయాలకు సంబంధించి జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయాల ఆస్తులను అన్యాక్రాంతం చేశారని పడగొట్టే పరిస్థితి లేదని వాటి విలువ ఎంత అవుతుందో డబ్బులు చెల్లించాలన్నారు. తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా వున్న దేవాలయాల ఆస్తులను వెలికి తీస్తానన్నారు. దర్గాలో వున్న ముజావర్లకు వంశపారం పర్యంగా పత్రాలు ఖచ్చితంగా వుండాలన్నారు. మసీదు, హిందూ దేవాలయాలు, చర్చిలకు ఎంత ఆస్తులు వున్నాయో ప్రజలకు తెలియచేయడమే నా లక్ష్యమన్నారు. వర్ఫ్‌బోర్డు భూమి దాదాపు 297.6 ఎకరాలు వుందన్నారు. దేవాలయాల హుండీలోని డబ్బు ఎక్కడ ఉన్నది లెక్క చెప్పాలన్నారు. హిందూ దేవాలయాలకు వందల ఎకరాలు వున్న కనుమరుగై పోయాయన్నారు. సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ప్రతి కులస్తున్ని పిలిచి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. దేవాలయాల ఆస్తులన్నీ తినేశారన్నారు. దర్గాల్లో దొంగ ముజావర్లు వున్నారని పత్రాలు ఏవైనా వుంటే చూపించాలని ముస్లిం సోదరులు వచ్చి పరిశీలిస్తారన్నారు. పెద్దపప్పూరులోని అశ్వత్థం దేవాలయంలో సంవత్సర ఆదాయం 7 లక్షలు మాత్రమే చూపిస్తున్నారని దాదాపు 24 లక్షల వరకు రావాల్సి వుందన్నారు. సిస్టం సరిగా లేదని వసతులు కూడా సరిగా లేవన్నారు. ఇప్పుడు ఆలయాలను పరిరక్షించే బాధ్యత మేము తీసుకున్నామని అభివృద్ధి అంటే ఏంటో ఆలయ వసతులు అంటే ఏంటో చేసి చూపిస్తామని ఆయన తెలియచేశారు.

# డ్రాగా ముగిసిన అండర్-16 టెస్ట్ మ్యాచ్



ప్రతిభ చూపిన క్రీడాకారులు

తాడిపత్రిటౌన్, జనవరి 30 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో గత రెండు రోజులుగా తాడిపత్రి ఆర్డీటి సబ్ సెంటర్ జట్టు, అనంతపూర్ స్పోర్ట్స్ అకాడమీ జట్ల మధ్య జరిగిన టెస్ట్ మ్యాచ్ గురువారం డ్రాగా ముగింది. మొదట టాస్ గెలిచిన అనంతపూర్ స్పోర్ట్స్ అకాడమీ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 68.1 ఓవర్లలో 434 పరుగుల భారీ స్కోక్ చేసి ఆలౌటైంది. ఈ జట్టులో సంజయ్ 162 పరుగులు, మరొక బ్యాట్స్‌మెన్ పంకజ్ 158 పరుగులు సాధించాడు. తాడిపత్రి జట్టు బౌలర్లు సమీర్ 3 వికెట్లు, శ్రీకాంత్, మిరాన్ రెండు వికెట్లు సాధించారు. 435 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన తాడిపత్రి ఆర్డీటి సబ్ సెంటర్ జట్టు 83.5 ఓవర్లలో 341 పరుగులకు అలౌటైంది. జట్టులోని సందానే 159 పరుగులు, రిశిచరణ్ 56 పరుగులు సాధించారు. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టులోని సంజయ్ మూడు వికెట్లు, దేవాన్ష్, లిఖిత, కిరణ్‌కుమార్ చెరో రెండు వికెట్లు సాధించారు. అనంతపురం అకాడమీ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 14 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 111 పరుగులు సాధించింది. ఇందులో దేవాన్ష్ 48 పరుగులు, కిరణ్‌కుమార్ 42 పరుగులు సాధించారు. రెహనా 18 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇరు జట్ల క్రీడాకారులకు తాడిపత్రి క్రికెట్ సెక్రటరీ సాధిక్‌వలి, అనంతపురం అకాడమీ క్రికెట్ కోచ్ యుగంధర్‌రెడ్డి, ఆర్.కుమార్, నరేష్, తాడిపత్రి క్రికెట్ కోచ్ భార్గవ్, తాడిపత్రి సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

# ఉపాధి పనులు కల్పించండి : ఎంపిడిఓ



మాట్లాడుతున్న ఎంపిడిఓ వాసుదేవరెడ్డి

యల్లనూరు, జనవరి 30 ప్రభాతవార్త

యల్లనూరు మండలంలోని ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు కల్పించాలని ఎంపిడిఓ వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ జాబ్‌కార్డులు వున్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని, 50 మంది సభ్యులకు ఒక గ్రూప్ మెయింటెన్ చేయాలని, ఒక గ్రూప్‌లో వున్న కూలీ మరొక గ్రూప్‌లో పనులు చేయరాదని, మస్టర్‌లో బినామీ పేర్లు ఉండరాదని కూలీల హాజరు శాతం పెంచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ షబ్బీర్‌బాష, టెక్నికల్ అసిస్టెంట్లు జయరాం, ప్రతాప్, శీనా, ఆడిల్, ఫీల్డ్ అసిస్టెంట్లు చింతలరాయుడు, వీరభూషణ, మనోహర్, అంజన్, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యుడిగా మోహన్‌గాంధీ

కదిరి, జనవరి 30 ప్రభాతవార్త



మోహన్‌గాంధీ

కాంగ్రెస్ పార్టీ కదిరి నియోజకవర్గ బాధ్యుడిగా సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చిలమత్తూరు మోహన్‌గాంధీని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎంహెచ్ ఇనాయతుల్లా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బాధ్యుడిగా ఎన్నికైన మోహన్‌గాంధీ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలను పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిలారెడ్డి, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు, ఇతర నాయకులకు దన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. వచ్చే స్థానిక సంస్థాగత ఎ న్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ బాధ్యుడిగా ఎంపికైన మోహన్ గాంధీకి కార్యకర్తలు, నాయకులు అభినందనలు తెలిపారు.

# చిన్నారికి ఆర్థిక సాయం అందించిన అభిజ్ఞ ఫౌండేషన్ చైర్మన్



చికిత్స పొందుతున్న చిన్నారి

కదిరి, జనవరి 30 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన మహ్మద్‌బాషా కూతురు ఫాతిమా 15 నెలల చిన్నారి బ్లెస్టూమా క్యాన్సర్‌తో కర్ణాటక రాష్ట్రంలో బెంగుళూరులో సెంటర్ క్యాన్సర్ ఫౌండేషన్ వైద్య శాలలో చికిత్స నిర్వహిస్తున్నారు. చిన్నారి ఆర్థిక పరిస్థితి ఇబ్బంది కరంగా ఉండటంతో వాల్మీకి విద్యా సంస్థల చైర్మన్ అభిజ్ఞ ఫౌండేషన్ అధినేత, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెంటనే స్పందించి వైద్య శాలకు వెళ్లి చిన్నారికి రూ.50వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. చిన్నారి వైద్య సేవల కోసం స్పందించి డాక్టర్ పాలవల పవన్‌కుమార్‌రెడ్డికి, కార్యకర్తలు, నాయకులు, ఆయన అభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



వ్యక్తిని పరామర్శిస్తున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, జనవరి 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని మధూడి, గొల్లహట్టి గ్రామానికి చెందిన దాసప్ప గుండె జబ్బుతో ఆసుపత్రి పాలయ్యారు. కర్ణాటక రాష్ట్రం సప్తగిరి ఆసుపత్రిలో చికిత్స పొందిన దాసప్పను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి బెంగుళూరుకు వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలిపారు. వీరి వెంట మడకశిర తెలుగుదేశం పార్టీ యువత ఉపాధ్యక్షులు కెంచు యాదవ్ ఉన్నారు.

# రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు

- ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు



రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు వున్న దృశ్యం

అమడగూరు, జనవరి 30 ప్రభాతవార్త

మండలంలోని కసంద్రం నుండి కొత్తూరు వెళ్లే ఒడిసి రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు ఏపుగా పెరగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ముళ్లపొదల కారణంగా ఈ రహదారిలో ప్రయాణిస్తున్నప్పుడు ఎదురుగా వచ్చే వాహనం దగ్గరకు వచ్చే వరకు కనిపించకపోవడంతో పలు మార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ రహధారి గుండా నిత్యం అధికారులు వెళుతుంటారని ఈ పరిస్థితిని గమనించి పెనుప్రమాదాలు సంభవించముందే అధికారులు స్పందించి రహదారికి ఇరువైపులా వున్న ముళ్లపొదలను తొలగింపచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ఐదవ ఆర్థిక ప్రణాళికా పథకాలను అమలు చేసుకుంటే మున్సిపాలిటీ అభివృద్ధి ఖాయం

- ఐదవ ఆర్థిక ప్రణాళిక కమిటీ అధ్యక్షులు డా.సి.నారాయణస్వామి



సమావేశంలో పాల్గొన్న కమిటీ అధ్యక్షులు డాక్టర్ సి.నారాయణస్వామి, మున్సిపాలిటీ అధ్యక్షులు రాజేష్

పావగడ, జనవరి 30 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో 5వ ఆర్థిక ప్రణాళిక పథకాలను రూపొందించుకొని అమలు చేసుకుంటే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందన్న అభిప్రాయాన్ని కమిటీ అధ్యక్షులు డాక్టర్ సి.నారాయణస్వామి తమ అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. గురువారం పావగడ మున్సిపాలిటీలో కౌన్సిలర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. 2023 ఫిబ్రవరి 28వ తేదిలోపు రాష్ట్ర గవర్నర్‌కు ఈ ప్రణాళిక సమాచారాన్ని అందిస్తామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చేపట్టవలసిన పథకాలను రూపొందించి అందించనున్నట్లు తెలిపారు. ఐదవ ఆర్థిక ప్రణాళిక పథకాలను మున్సిపాలిటీ అధికారులు ఉపయోగించుకుంటే అభివృద్ధి చెందుతుందన్నారు. మున్సిపాలిటీలోని స్మశాన వాటిక, మురికి కాలువల నిర్మాణం, వీధి దీపాలు తదితర సమస్యలను కౌన్సిలర్లు, కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపాలిటీ అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ.. సోలాపార్క్‌తో ప్రపంచంలోనే గుర్తింపు పొందిన పావగడ వెనుకబడిన తాలూకాగా గుర్తింపబడిందన్న అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. పావగడ మున్సిపాలిటీ చుట్టుపక్కల భవనాల నిర్వాణం జరిగి అభివృద్ధి చెందుతున్నదని ప్రభుత్వం నుంచి మున్సిపాలిటీకి నిధులు కొరత ఉందన్నారు. 14, 15, ఐదవ ఆర్థిక ప్రణాళిక నుంచి అధిక నిధులను విడుదల అయ్యేలా చూడాలని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ కమిటీకి వినతిపత్రాన్ని అందించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛతా కార్యానికి న్యాయమూర్తి సిద్ధలింగప్రభుచే శ్రీకారం

బళ్లారి, జనవరి30, ప్రభాతవార్త

జాతీయ స్వచ్ఛతా దినాచరణ సందర్భంగా నగరంలోని తాళూరు రోడ్డులో గల నూతన కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో గురువారంనాడు స్వచ్ఛతా కార్యం జరుగగా, జిల్లా కోర్టులోని వివిధ న్యాయాలయాల న్యాయమూర్తులు, అధికారులు, సిబ్బంది పాల్గొని స్వచ్ఛతా పనులు చేపట్టారు. ఈ సందర్భంలో మాట్లాడిన జిల్లా ప్రధాన కుటుంబ కోర్టు న్యాయమూర్తి సిద్ధలింగప్రభు మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీజీ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించి జాతీయ స్వచ్ఛతా దినంగా పాటిస్తున్నట్లు, స్వచ్ఛతా, నైర్మల్యతకు ప్రాముఖ్యతనిద్దామని పిలుపునిచ్చారు. 1వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి విద్యాధర్ శిరహట్టి మాట్లాడుతూ జాతీయ న్యాయసేవల ప్రాధికారం సూచన మేరకు స్వచ్ఛత కార్యాన్ని చేపట్టినట్లు, మహాత్మాగాంధీజీ వర్ధంతి దినం సందర్భంగా జిల్లా కోర్టులో భజన, మౌన ఆచరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పరిసరాల స్వచ్ఛతతో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగిస్తే అనారోగ్యంబారిన పడే అవసరం ఉండబోదని, ప్రతి పౌరుడు దీనిని పాటించాలని, తమ కుటుంబాల్లోని పిల్లలకు పరిసరాల శుభ్రత, స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు రాఘవేంద్రగౌడ, బి.జి.ప్రమోద, వాసుదేవ రాధాకాంత్‌గుడి, ఇబ్రహీం ముజావర్, అపర్ణ, నస్రత్‌ముక్తార్ అహ్మద్‌ఖాన్, సివిల్, జేఎంఎఫ్‌సీ న్యాయమూర్తి అమీద్‌ఘట్టి, అదనపు సివిల్ న్యాయమూర్తి ఈరప్ప ధవళేశ్వర్, సన్నహనుమగౌడ, రూపచినివార, ముదుకప్ప, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ జాబితాలో అంతర్గత రిజర్వేషన్ వర్గీకరణ రద్దు చేయండి

బళ్లారి, జనవరి30, ప్రభాతవార్త

ఎస్సీ కులాల జాబితాలో అంతర్గత రిజర్వేషన్ వర్గీకరణ రద్దు చేయాలని భంజారా సమాజం గోరసేన జాతీయ సంఘటన జిల్లాధ్యక్షులు చంద్రానాయక్ డిమాండ్ చేశారు. స్థానిక పత్రికాభవన్‌లో గురువారంనాడు ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన ఆయన న్యాయమూర్తి హెచ్.ఎన్.నాగమోహన్‌దాస్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అంతర్గత రిజర్వేషన్‌ను జారీ చేసేందుకు షెడ్యూల్డ్ కులాల జాతుల్లో ఉప వర్గాలను చేసేందుకు వర్గీకరణ జరిపేందుకు ది కమిషన్ ఆఫ్ పింక్వయి యాక్ట్-1952 చట్టం కింద ఆదేశం చేశారని, నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించే గడువును కూడా ఇచ్చినట్లు, ఇందులో భాగంగా న్యాయమూర్తి నాగమోహన్‌దాస్ కమిషన్ 2025 జనవరి 31వ తేదీలోగా ఎస్సీల జాబితాలో ఉన్న అన్ని కులాలు, అభ్యంతరాలను అందజేయాలని తెలిపినట్లు చెప్పారు. కర్ణాటక రాష్ట్రంలో భంజారా సముదాయానికి సంబంధించితమ సంఘటన సంస్థ సదాశివ కమిషన్ నివేదికలో నమోదైన 12 లక్షల జన సంఖ్య ఉన్నదన్న విషయం ఒప్పుకోవడంలేదని, కర్ణాటక రాష్ట్రంలోని 20 జిల్లాల్లో భంజారా సమాజానికి చెందిన లక్షలాది మంది ప్రజలు ఉన్నారని, దీనిని కమిషన్ గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో గౌరవాధ్యక్షులు గోపీనాయక్, ప్రకాష్‌నాయక్, బసవరాజనాయక్, సూర్యనాయక్, శేఖర్‌నాయక్, ఠాకూర్ నాయక్, రాజేష్‌నాయక్, ఆనంద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ల అభిప్రాయాలు తెలుసుకోకుండా బడ్జెట్ ఎలా ప్రవేశ పెడతారు

- కౌన్సిల్ సమావేశంలో అధికారులపై మండిపడ్డ కౌన్సిలర్లు - బడ్జెట్ సమావేశం వాయిదా





సమావేశంలో మాట్లావవడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్,సమావేశానికి హాజరైన మున్సిపల్ కౌన్సిలర్లు

కదిరి, జనవరి 30 ప్రభాతవార్త

మున్సిపాలిటీకి సంబంధించి 2025-2026వ ఆర్థిక సంవత్సరానికిగాను బడ్జెట్‌ను కౌన్సిలర్ అభిప్రాయాలు తెలుసుకోకుండా ఎలా ప్రవేశ పెడతారంటూ కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తారు. గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ పరికి నజిమున్నిసా సాధిక్ అధ్యక్షతన మున్సిపల్ బడ్జెట్, సాదారణ సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలోనే పట్టణ అభివృద్ధిపై కౌన్సిలర్ల అభిప్రాయాలు తీసుకోకుండా తీర్మాణాలు ఎలా ప్రవేశ పెడతారంటూ కౌన్సిలర్లు మండి పడ్డారు. సమావేశం ముందుగా మున్సిపల్ అభివృద్ధిపై అజెండాను అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు కళ్యాణ్‌కుమార్, కె.ఎ.షబ్బీర్‌లు మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా సమావేశం నిర్వహించని, ఇప్పుడు సమావేశం ఎందుకు నిర్వహిస్తున్నామని అధికారులు నిలదీశారు. అభివృద్ధి పనులపై కౌన్సిలర్లతో ఏ మాత్రం చర్చించకుండా తెలపకుండా బడ్జెట్ ఎలా ప్రవేశ పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వార్డుడల్లో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించకుండా వాటికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఓట్లు వేసిన తమ వార్డు ప్రజలకు తాము సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ స్పందించి ప్రతి వార్డుకు అభివృద్ధి పనుల కోసం సమానంగా నిధులు కేటాయించామని, అజెండాలోని వివిధ అంశాలకు కౌన్సిలర్లు ఆమోదం తెలపగా బడ్జెట్ అంశాన్ని వాయిదా వేశారు. నాలుగు నెలలుగా పట్టణ అభివృద్ధిపై చర్చ జరపలేదని, ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని కౌన్సిలర్లు ముక్తకంఠంతో అధికారులను గట్టిగా నిలదీశారు. కొన్ని వార్డుల పట్ల పక్షపాత ధోరణి అవలంభిస్తూ నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. అజెండాలో పొందు పర్చిన అభివృద్ధి పనులకు కౌన్సిలర్లు ఏకాభిప్రాయం తెలపడంతో కొన్ని అంశాలను ఆమోదం తెలిపారు. కౌన్సిలర్లు ఫయాజ్, ఆల్ఫా ముస్తఫాలు మాట్లాడుతూ.. వైసీపీ కౌన్సిలర్లు బడ్జెట్‌ను ఆమోదించకుండా వాయిదా వేయడంపై తప్పు బట్టారు. బడ్జెట్ కనుక ఆమోదం పొంది ఉంటే మున్సిపాలిటీకి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.75 కోట్లు మంజూరు అయ్యాయని, ఈ నిధులతో పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు జరిగేవని, అలాగే ప్రస్తుతం మున్సిపాలిటీలో 19 కోట్ల రూపాయలు నిల్వ ఉన్న నిధులు కలిపి మొత్తం 92 కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి జరిగేదన్నారు. 2025-26 బడ్జెట్ ఆమోదం పొందకపోవడం ఇందుకు బాధ్యత వైసీపీ కౌన్సిలర్లు వహించాలన్నారు. పై విషయంపై చైర్‌పర్సన్ స్పందించి మూడు రోజుల్లోనే బడ్జెట్ సమావేశాలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని బడ్జెట్ ఆమోదం పొందితే ఆర్థిక సంఘం నిధులు అభివృద్ధికి వినియోగించేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము గంగాదేవి, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఓడిసిలో దొంగల హల్‌చల్

- బెంబేలెత్తుతున్న ప్రజలు
- నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకుంటే దోపిడీలు అదుపు చేయవచ్చు అంటున్న పోలీసులు



షట్టర్ మెండిన దుండగులు

ఓబుళదేవరచెరువు , జనవరి 30, ప్రభాతవార్త

మండల కేంద్రంలో దొంగలు వరుస దోపిడీలు చేసుకుంటూ హల్చల్ చేస్తున్నారు. ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతుందోనని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. పోలీస్ స్టేషన్లో తగినంత సిబ్బంది ఉన్న బందోబస్తుల్లో తీరిక లేకుండా ఉండడంతో ఇదే అదునుగా భావించి దొంగలు యెదేచ్ఛగా తమ పనిని కొనసాగించుకుంటూ వెళ్తున్నారు. రెండు రోజుల క్రితం వేమారెడ్డి పల్లి సమీపంలోని రెయిన్బో పాఠశాల వద్ద కొట్టులో భార్గవి అనే మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కెళ్ళిన ఘటన మరువకనే బుధవారం అర్ధరాత్రి దాటాక మండల కేంద్రంలోని కదిరి హిందూపురం ప్రధాన రహదారి పై ఉన్న మూడు దుకాణాల్లో దొంగలు చొరబడి నగదు దోచుకు వెళ్లారు. అహమ్మద్ వలి కిరాణా షాప్ లో రూ. 30 వేలు, షఫీ మెడికల్ స్టోర్ లో కొంతమేర నగదు, మరో కిరాణా షాప్ లో షట్టర్ మెండి లోనికి వెళ్లగా షాపు వారు కేకలు వేయడంతో అక్కడి నుంచి పరారయ్యారు. సంఘటన స్థలాన్ని నల్లమాడ సీఐ నరేంద్ర రెడ్డి,



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ నరేంద్రారెడ్డి

సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి, క్లూస్ టీం బృందం పరిశీలించి వివరాలు సేకరించారు. బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. షాపులు, ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దోపిడీలను అరికట్టేందుకు వీలవుతుందని సిఐ నరేంద్ర రెడ్డి దుకాణదారులకు సూచించారు. వరుస దోపిడీలపై జరుగుతున్న పరిణామాల పట్ల షాప్ యజమానులతో స్థానిక స్టేషన్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ నరేంద్రారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ... షాపులు ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే అక్కడ జరిగే దృశ్యాలు రికార్డ్ అవుతాయన్నారు. షాపుల వారందరూ సంయుక్తంగా అవసరమైన చోట సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా కొత్త వ్యక్తుల పట్ల, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రధానంగా శివార్లలో ఏర్పాటు చేసుకున్న షాపులవారు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఎస్సై వెంకట్ రాముడు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ సిబ్బంది లోకేష్, ప్రతాప్, చంద్రహాస్ పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డికి బెస్ట్ అవార్డు

నంబులపూలకుంట, జనవరి 30 ప్రభాతవార్త



కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న లోకేశ్వర్‌రెడ్డి

మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వ్యవసాయ అధికారి అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లోకేశ్వర్‌రెడ్డిని గురువారం నరసింహారెడ్డి, అంజినేయులు, ఇంతియాజ్, నారాయణస్వామి, యుగంధర్ తదితరులు ఘనంగా సన్మానించారు. లోకేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. అవార్డు తీసుకోవడంతో బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు.

# నిరుద్యోగుల సమస్యల విముక్తి కోసం వీరోచిత పోరాటాలు చేద్దాం

- సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్



ఎఐవైఎఫ్ మహా సభలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్

కదిరి, జనవరి 30 ప్రభాతవార్త

దేశంలో నిరుద్యోగం తాండవం చేస్తోందని నిరుద్యోగుల సమస్యల విముక్తి కోసం వీరోచిత పోరాటాలు చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ఎఐవైఎఫ్ జిల్లా మహా సభకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్ సంతోష్‌లు హాజరై వారి చేతులు మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుద్యోగ పోరాట మార్గంలో సమస్యలు, బాధలు, వెలుగెత్తడంలో ఎఐవైఎఫ్ అగ్రభాగాన నిలిచిందన్నారు. మాజీ ఎఐవైఎఫ్ మధు మాట్లాడుతూ.. దేశంలో మత వాదుల శక్తుల పెరుగుదలతో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లిందని, దేశ రాజకీయ వ్యవస్థను ధ్వంసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని వాటిని తిప్పికొట్టడానికి విప్లవకార ఉద్యమాలతో యువత సమేకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు, జిల్లా అధ్యక్షులు అంజన్‌బాబు, నాయకులు మహేంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు కాటమయ్య, పవన్‌కుమార్, ఆదెప్ప, రమణ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీసాయినాథునికి పంచామృతాభిషేకాలు



యల్లనూరు, జనవరి 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# మండల ఎంపీడీవోకు సన్మానం



ఎంపీడీవో రఘునాథ గుప్తా కు టెక్నికల్ అసిస్టెంట్ గంగాధరను సన్మానిస్తున్న మండల బిజెపి నాయకులు

నల్లచెరువు జనవరి 30, ప్రభాతవార్త

నల్లచెరువు మండల అభివృద్ధి కార్యాలయం నందు మండలాధికారి ఎండిఓ మరియు టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్ కు బిజెపి మండల అధ్యక్షులు వేమ నారాయణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు పూలమాలలు వేసి దృశ్యాలంతో సన్మానించారు. సందర్భంగా మండల అధ్యక్షులు వేమ నారాయణ మాట్లాడుతూ మండల అధికారులు సేవలను గుర్తించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వారికి అవార్డులు ఇవ్వడం జరిగిందని మండలంలో అధికారులు మరెన్నో సేవలు అందించి రాబోయే రోజుల్లో మరెన్నో అవార్డులు అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీటి ఆంజనేయులు. బిజెపి సీనియర్ నాయకులు కేసి వెంకట నారాయణ. డి రఘునాథ్ రెడ్డి. వై రఘునాథ్ రెడ్డి. రామాంజనేయులు భయ్యా రెడ్డి. శంకరాచారి. వేమయ్య. గణేష్. వెంకటరమణ. బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకోండి

ఎంపీడీవో రఘునాథ్ గుప్తా



నల్లచెరువు, జనవరి 30, ప్రభాతవార్త

నల్లచెరువు మండల అభివృద్ధి కార్యాలయం నందు ఎంపీడీవో రఘునాథ్ గుప్తా. గురువారం పత్రిక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విజయవాడ వారి ఆదేశాల మేరకు.. స్వయం ఉపాధి పథకం ద్వారా సబ్సిడీ రుణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని బిసి ఈ బీసీ .కమ్మరెడ్డి .క్షత్రియ. వైశ్య .బ్రాహ్మణ .కాపు బలిజ. కులాలకు చెందిన వారు నిరుద్యోగ యువత. యువకులకు. దరఖాస్తు చేసుకోవాలని.. ఎందుకు సంబంధించిన. ఏపీ .ఓబి ఎం .ఎం. ఎస్ వెబ్సైట్ ద్వారా ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 7. లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని. మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్లు దరఖాస్తు చేసుకోవాలని. దరఖాస్తుదారుల వయసు బి.సి ఈ బి సి వారికి.21. సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య ఉండా లని కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకునే వారి వయసు 21 .సంవత్సరాల నుండి 50. సంవత్సరాల మధ్య ఉండాలి. అని బి.పి ఎల్ కుటుంబాలకు చెంది ఉండాలి .కుల ధ్రువీకరణ పత్రం .డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ .రేషన్ కార్డు. ఆధార్ కార్డు. పాస్పోర్ట్ సైజ్ ఫోటో. బ్యాంకు పాస్ బుక్. మొదలగు డాక్యుమెంట్లతో సచివాలయం కార్యాలయానికి వెళ్లి. దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

06ATP27_06ATP27.qxd 30-01-2025 PM 10:28 Page 1



## ప్రారంభమైన మాఘమాసం పూజలు

బత్తలపల్లి, జనవరి30 ప్రభాతవార్త



సంఘమేశ్వరక్షేత్రంలోని శివుడు.



విశేష పూజలందుకుంటున్న లక్ష్మివెంకటేశ్వరులు

మాఘమాసంను పురస్కరించుకొని పెద్ద సంఖ్యల భక్తులు దేవాలయాలకు చేరుకొని మాఘమాసం పూజలు నిర్వహించారు. గురువారం మాఘమాసం రాగానే మహిళలు తెల్లవారుజామునే మాఘస్నానాలు ఆచరించి తడిగుడ్డలతో దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. దేవాలయాలలో దీపాలు వెలిగించి ప్రదక్షణలు చేశారు. ఆదివారం మొదటి ఆదివారం నుంచి ప్రతి ఆదివారం ఇంటిలో శుభ్రతను ఆచరించి దేవాలయాల వద్ద. కోనేరు వద్ద పాలు పొంగులు చేపడతారు. తద్వారా అశ్వర్థ నారాయణస్వామి కరుణాకటాక్షలు పొందుతారన్న నమ్మకం. అదేవిధంగా శివునికి కూడా అత్యంత ప్రీతివంతమైన మాసమని శివభక్తుల విశ్వాసం. మాఘమాసం కావడంతో బత్తలపల్లిలోని లక్ష్మీవెంకటేశ్వరుడు. శ్రీలలితా త్రిపుర సుందరీ సమేతా ఓంకారేశ్వర దేవాలయంలో శివదీక్షాపరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోట్లమర్రి, ముష్టూరు శివాలయాలు. గంటాపురం అప్పస్వామి. దంపెట్ల చెన్నకేశవాలయం, డి. చెర్లోపల్లి సిద్ధేశ్వరాలయం. మాల్యవంతం, రామాపురం, కోడేకండ్ల వీరనారాయణస్వామి దేవాలయాలు, సంజీవపురం కాటికోటేశ్వర క్షేత్రం, సంఘమేశ్వర క్షేత్రంలలో మహిళలు మాఘస్నానాలనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘమేశ్వరంలో సతీసమేతంగా భక్తులు నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తహాశీల్దారుకు సన్మానం

అగళి, జనవరి 30 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న తహాశీల్దారు

ఇటీవల గణతంత్ర దిరోత్సవ సందర్భంగా జిల్లాలో ఉత్తమ తహాశీల్దారుగా నుబ్బారావును కలెక్టర్ ఎంపిక చేసి అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందించారు. ఉత్తమ తహాశీల్దారుగా ఎంపికైనందుకు ఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు షౌకతలి, మాజీ ఎంపిపి నరసింహప్ప తదితరులు తహాశీల్దారును పూలమాలలతో, శాలువాతో సన్మానించారు. మరిన్ని అవార్డులు తీసుకోవాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు కోరారు.

## సూపర్ సిక్స్‌ను ప్రజలకు అందించాలి

అగళి, జనవరి 30 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయ కర్త

తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు సూపర్ సిక్స్‌ను అందించి ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోవాలని వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త ఈరలక్కప్ప అన్నారు. అగళి శంకరేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.. లోఓల్టేజీలేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ నెమరువేసుకుంటున్నారని, ఆ విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిన యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. రైతుల కోసం లో ఓల్టేజీ సమస్య విషయమై త్వరలోనే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు ఆనంద్ రంగారెడ్డి, కన్వీనర్ శ్రీనివాస్, తిమ్మరాయప్ప, భోజన్న, నాగరాజు, గాయత్రి హేమంత్, హనుమంతరాయప్ప, గోవిందరాజు, సర్పంచు ముద్దరాజు, రామకృష్ణప్ప ఇంకా కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. ప్రధానంద్ ఆరాధ్య, శివన్న, బసవరాజు తదితరులు ఉన్నారు.

## డ్రిప్పు, స్ప్రింకర్లు కావాల్సిన రైతులు దరఖాస్తులు చేసుకోండి

బత్తలపల్లి, జనవరి 30 ప్రభాతవార్త

ఏపీఎంఐపీ ద్వారా ప్రభుత్వం నుండి సబ్సీడీతో పొందే డ్రిప్పు, స్ప్రింక్లలర్సు కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏపీ ఎంఐపీ ఎంఐఏఓ శివశంకర్ పేర్కొన్నారు. గురువారం బత్తలపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డ్రిప్, స్పింకర్లు కావాల్సిన రైతులు కేవలం ఆన్లైన్ పేమెంట్స్ ద్వారానే డీడీలు చెల్లించాలన్నారు. ఫోన్ ఫే. లింకు ద్వారా ఫోన్ ఫ్లే. గూగుల్ ఫే. నెఫ్ట్ ఆర్టిజిఎస్, నెట్ బ్యాంకింగ్ ద్వారానైనా డీడీలు కట్టుకోవచ్చునన్నారు. ఆనగా యుపీఐ ఐడీ ద్వారానే పేమెంట్స్ జరగాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు రూపంలో ఎవ్వరికి కూడా డబ్బులు చెల్లించవద్దన్నారు. ఈ విషయాన్ని ఇంతకుముందే మీడియా ముఖంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్ తెలియజేసినట్లు వివరించారు. ఈ మధ్యకాలంలో ఉమ్మడి అనంతపురం" జిల్లాలో కొంత మంది పని కట్టుకొని, నకిలీ కుటుగాళ్లు నకిలి కంపెనీల పేర్లు చెప్పుకొని, మేము ఆ కంపెనీ డీలర్స్, ఈ కంపెనీ ఎంప్లాయిస్ అని డబ్బులు కట్టించుకొని రెండు, మూడు రోజుల్లో మెటీరియల్స్ సప్లై చేస్తామని బూటకపు మాటలు అబద్దాలు చెప్పి కొన్ని మండలాల్లో డబ్బులు వసూలు చేసి మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు కనుక దయచేసి రైతులు అర్థం చేసుకొని ముందు జాగ్రత్త పడాలని ఎవరి చేతికి డబ్బులు ఇవ్వకూడదని. నకిలి కంపెనీ ఎంప్లాయిస్, డీలర్స్ ఈ విదంగా చేస్తారని తెలియజేస్తున్నట్లు తెలిపారు. కావున మీ దగ్గరలోని రైతు సేవ కేంద్రాలలో అగ్రికల్చర్ అసిస్టెంట్లను కలిసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## వాహన చోదకులు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలిఎస్సై ఇషాక్ భాష

అమరాపురం జనవరి 30 ప్రభాతవార్త



వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు గురువారం ఎస్సై ఇషాక్ బాష ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో ఎస్ ఐ లురామాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు అవగాహన కల్పించారు. వాహన చోదకులు రోడ్డు నిబంధనలను పాటించాలని ముఖ్యంగా ద్విచక్ర వాహనంలో ప్రయాణించే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం శ్రేయస్కారమన్నారు. అదేవిధంగా వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ కెంచమాంబ దేవి ఉత్సవాలు

అమరాపురం జనవరి 30ప్రభాతవార్త



హోమాది కార్యక్రమాలు దృశ్యం

మండల పరిధిలో ఉదుగూరు గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద యాత్ర ఉత్సవాలు గురువారం ప్రారంభమైనాయి. ఈసందర్భంగా దేవాలయ ప్రాంగణంలో వేద పండితులు గణపతి పూజ కలసస్థాపన జలాధివాసం క్షీరాదివాసం మరియు మహా మంగళహారతి మరియు వాస్తు హోమం తదితర కార్యక్రమాలను ప్రారంభించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెంచమాంబ సేవాసమితి సభ్యులు సిద్ధేశ్వర గౌడ్ ,గోవర్ధన్, మూర్తణ్ణప్ప, శివకుమార్, వీరలింగప్ప, చంద్రశేఖర్ గౌడ్ ,ప్రకాష్, జి కుమార్ ,వీరలింగప్ప, హనుమంతరాయప్ప లు మరియు దేవాలయానికి సంబంధించిన అర్చకులు దేవాలయ యజమానులు ఈ కార్యక్రమం ఏర్పాట్లను సిద్ధం చేశారు. అదేవిధంగా నేడు శ్రీ కెంచమాంబదేవి, ప్రాణ ప్రతిష్టాపన, ధ్వజస్తంభం, మృత్యుంజయ హోమం,నవగ్రహహోమం తదితర పూజా కార్యక్రమాలు, ఫిబ్రవరి 1న శ్రీ తిమ్మప్ప స్వామి, శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మరియు హారతి ఉత్సవాలు,2న బండి అలంకార పూజ,3న జలది ఉత్సవాలు,4న దేవతామూర్తుల ఊరేగింపు,5న కెంచమాంబ దేవి, బండి ఉత్సవంలో 101 ఎడ పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

మడకశిర జనవరి 30 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు భూతన్న

మండల పరిధి లోని జిల్లడగుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు భూతన్న ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె. భూతన్న మాట్లాడుతూ సూర్యుడు అస్తమించని రాజ్యానికి పడమటి దారిని చూపిన క్రాంతి, తూర్పు తెల్లారని నడిరాత్రికి స్వేచ్ఛా భాణుడి ప్రభాత క్రాంతి మన శాంతి కపోతం మహాత్మా గాంధీ అని, ఆంగ్లేయులను ఆయుధాలతో ఎదుర్కొన లేమనే నగ్న సత్యాన్ని గ్రహించి సత్యాగ్రహం, అహింసా మంత్రం, సహాయ నిరాకరణ వంటి ఆయుధాలతో శాసనోల్లంఘన ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలను చేపట్టి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో సహా పెకలించి భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని అందించినది బాపూజీ అని, ఆయన కలలను సాకారం చేయడం ప్రతి భారతీయుడు విధి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.కరియణ్ణ, ఎస్.లలితమ్మ, జి.రామాంజనేయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రొళ్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి...!

ఎరుకల ప్రజా పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల సురేష్ డిమాండ్...!

ధర్మవరం, జనవరి30,ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న గుజ్జల సురేష్

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అంటే ఏంతో గౌరవప్రదంగా భావిస్తారని . అటువంటి వృత్తికి కలంకం తెచ్చేలా ప్రవర్తించిన అగళి డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్ప పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు మరియు మాంసం దుకాణాలు బంద్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారిచేసింది. ఈ ఆదేశాలు ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి అని ఉన్నత అధికారులు హెచ్చరించినప్పటికి ఆదేశాలను బేఖాతారు చేస్తూ, మనల్ని ఎవర్రా ఆపేది అన్నచందంగా తనకు అవార్డు వచ్చిందని జనవరి 26 ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజున అందరికీపార్టీ అంటూ రొళ్ల మండల కేంద్రంలోని డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్ప ఒకపక్క ఉత్తమ ఉపాధ్యాయుడు గా అవార్డు జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా తీసుకుంటూ మరోపక్క పాఠశాల లోని పిల్లలకు చికెన్ బిర్యానీ చేయించారు. అందుకు బాధ్యుని గా చేస్తూ శాఖ పరమైన చర్యలు తీసుకొని, అవార్డు రద్దు చేయాలని. ఈ సంఘటన డిసీఓ దృష్టికి పత్రికల ద్వారా వెళ్లినప్పటికీ పాత్రికేయులతో మొదటసారి క్షమించాలి అని ఇలాంటివీ చూసిచూడనట్టు మీరు కూడా పోవాలి అని అనడం ఎంత వరకు సమ ంజసమని ప్రశ్నించారు. ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవడంలో డిసిఓ విఫలమయ్యారని,పాఠశాల కు చికెన్ సరఫరా చేసే వెండర్ రామాంజినేయులు కాంట్రాక్ట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వారిపై చర్యలు తీసుకోకుంటే శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని ప్రజా సంఘాలని కలుపుకొని పాఠశాలలను ముట్టడిస్తామన్నారు. గణతంత్ర దినోత్సవం రోజున ఏ స్కూల్లలో అయితే చికెన్ వండించారో ఆ స్కూల్ పై ఉన్నతా అధికారులు విచారణ జరిమించేలా వారి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

**గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం మీడియా పై అనుచిత వ్యాఖ్యలు తగదు**

గుంతకల్ ఎమ్మెల్యే జయరాం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న పాత్రికేయుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం వైపిపిఎస్ (ఎరుకల ప్రజా పోరాట సమితి) తీవ్రంగా ఖండిస్తోందన్నారు. రాసిన వార్తల్లో వాస్తవాలు లేకపోతే అందుకు తగ్గట్టుగా నిబంధనల ప్రకారం న్యాయస్థానాలను సంప్రదించాలి కానీ పాత్రికేయులను రైలు పట్టాల మీద పడుకోబెడతానంటూ, తాటతీస్తానంటూ బెదిరింపులు చేయడం తగదన్నారు. సామాన్యులకు ఆదర్శంగా ఉండవలసిన ప్రజా ప్రతినిధులు ఇలాంటి వ్యాఖ్యలు ఎంత వరకు సమాంజసమని, ఎమ్మెల్యే పాత్రికేయులకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## కందుల కొనగోళ్లలో నిబంధనలు సడలించండి

-మంత్రి పయ్యావుల కేశవ్‌కు సీపీఎం నాయకుల వినతి

ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త

కందుల కొనగోళ్లకు మార్క్‌ఫెడ్ విధించిన నిబంధనలు సడలించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సీపీఎం నాయకులు విన్నవించారు. ఉరవకొండ రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలను పంపిణీ చేయడానికి గురువారం మంత్రి ఉరవకొండకు రాగా సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి ఎ.రంగారెడ్డి ఆయన్ను కలిసి ఈమేరకు వినతిపత్రం అందించారు. నిబంధనలకారణంగా ఉరవకొండలో కందుల కొనగోళ్లు జరుగడంలేదని దీంతో రైతులు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి కర్నాటక తదితరప్రాంతాలకు పంటనుతరలించి విక్రయించుకోవాల్సి వస్తోందన్నారు. పప్పుశెనగ పంట నూర్పిడులు దాదాపు పూర్తీ అకావచ్చాయని ప్రభుత్వం వెంటనే మద్దతు ధరను నిర్ణయించాలన్నారు. పప్పుశెనగ కొనగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటను కొనగోలు చేయాలన్నారు. హంద్రీనీవా, హెచ్ఎల్‌సీ ఆధునికీకరణ పనులు చేపట్టి, పిల్ల కాలువల ద్వారా ప్రతి ఎకరాకు నీటిని అందించాలని కోరారు. ఉరవకొండ ప్రాంతాన్ని కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు.

## ఉరవకొండలో సభ నిర్వహణలో ఏపీఎంఐపీ నిర్లక్ష్యం..!

-మంత్రి, ఎంపీ, కలెక్టర్ పాల్గొనే సభలో కుర్చీల కొరత

-మీడియా, స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానం కరువు

ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త



ఉరవకొండ సభా వేదిక దృశ్యం

జిల్లాలో బిందు, తుంపర సేద్యాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాయితీతో అందిస్తున్న డ్రిప్, స్ప్రింకర్ పరికరాల పంపిణీ కార్యక్రమం సభ ఏర్పాట్లు చేయడంలో ఏపీఎంఐపీ తీవ్ర నిర్లక్ష్యం చూపిందని చెప్పాలి. ఉరవకొండ గురువారం జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని, కార్యక్రమానికి పెద్దఎత్తున రైతులు, ప్రజలు తరలివస్తారని తెలసినా ఆశాఖ అధికారులు అందుకు తగ్గట్టు వేదికను ఏర్పాటు చేయకపోవడంతో గంధరగోల పరిస్థితులు నెలకొన్నాయి. వేదికను చిన్నదిగా ఏర్పాటు చేయడంతో కూర్చోవడానికి కుర్చీలు, స్థలంలేక రైతులు, ప్రజలు ఎండలోనే నిలబడాల్సి వచ్చింది. సభ ఆధ్యంతం మైకులు సరిగ్గా పనిచేయకపోవడంతో మంత్రి, ఎంపీ, కలెక్టర్ ఒకింత అసహనానికి గురయ్యారు. కార్యక్రమానికి ఏపీఎంఐపీ అధికారులు మీడియాను సైతం ఆహ్వానించి వారు కూర్చొని న్యూస్ కవర్ చేయడానికి కుర్చీలు కూడా వేయకపోవడంతో మీడియా ప్రతినిధులు రెండు గంటలపాటు నిలబడే ఉండాల్సి వచ్చింది. కార్యక్రమం మండల పరిషత్ ఆవరణంలో జరుగ్గా సభా వేదికపైకి స్థానిక ఎంపీపీతోపాటు ఇతర ప్రజా ప్రతినిధులను ఆహ్వానించకపోవడం విశేషంగా చెప్పాలి. కార్యక్రమానికి హాజరు కావడానికి ఎంపీపీతోపాటు సర్పంచులు, ఎంపీటీసీ కొందరు మండల పరిషత్ కార్యాలయంలోనే ఉండగా వారిని వేదికపైకి ఆహ్వానించలేదు.

## కరెంటు షాక్ తో పాడి ఆవు మృతి

బుక్కపట్నం.జనవరి 30 ప్రభాతవార్త

బుక్కపట్నం మండలం మారాల పంచాయతీ రామ సాగరం గ్రామంలో పొలాలలో మేత మేయడానికి వెళ్ళిన పాడి ఆవు నీరు తాగడానికి వెళ్లగా కరెంటు వైర్లు తగిలి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పాడి ఆవు యజమాని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం నుంచి తగిన సాయం అందజేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఇలా వైర్లు తగిలి ఎన్నో మూగ జీవులు అసువులు బావడం జరిగింది

## కంది విత్తన కొనుగోలు కేంద్రం ప్రారంభం

విడపనకల్లు జనవరి 30 ప్రభాత వార్త :



విత్తన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని స్థానిక వ్యవసాయ శాఖ గోడౌన్‌లో గురువారం ప్రభుత్వ ప్రత్యేక కంది విత్తన కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ సౌజన్యంతో, ఏం.ఏ.సి. సి సొసైటీ ప్రతినిధి శ్రీ భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని అగ్రికల్చర్ ఆఫీస్ గోడౌన్ వద్ద ప్రారంభించినట్లు మండల వ్యవసాయాధికారి పెన్నయ్య తెలిపారు. ఈ విత్తన కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు పండించిన కంది విత్తనాలను కొనుగోలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మార్క్ ఫెడ్ మార్గదర్శకాలకు అనుగుణమైన కంది విత్తనాన్ని మాత్రమే కొనుగోలు చేయనున్నారు. మార్క్ ఫెడ్ మార్గదర్శకాల ప్రకారం, తేమ శాతం 12 మించని విత్తనాలను మాత్రమే స్వీకరిస్తారని వెల్లడించారు. కొనుగోలు చేసిన విత్తనాలు అనంతపురంలోని మార్క్ ఫెడ్ గోడౌన్‌కు చేరిన వారం రోజుల్లో రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయబడతాయని తెలిపారు. రైతులు పండించిన కందిని విక్రయించేందుకు తమ పంటకు సరైన మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వ సహకారంతో ఏర్పాటైన ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభం రైతులకు ఎంతగానో ఉపయోగపడనుందని మండల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సజావుగా మున్సిపల్ కౌన్సిల్‌మీట్

గుత్తి, జనవరి 30 ప్రభాతవార్త



కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సజావుగా కొనసాగింది. చైర్‌పర్సన్ వన్నూర్‌బీ అధ్యక్షతన పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ తమ వార్డుల్లోనెలకొన్న డ్రైనేజి, తాగునీరు. విద్యుత్‌దీపాలు, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వచ్చే ఆర్థిక సంవత్సరానికి మార్కెట్ సుంకం వసూలు చేసుకునేందుకు బహిరంగవేలం నిర్వహించాలని నిర్ణయించారు. ఇటీవల కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషను సమావేశంలో ఘనంగా సత్కరించారు. అంతకుముందు మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో కమీషనర్ జబ్బార్‌మియా, వైస్‌చైర్మన్ బిందె వరలక్ష్మియాదవ్, కౌన్సిలర్లు, సంబంధిత విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా రహిత సమాజమే లక్ష్యం

-అసిస్టెంట్ కమీషనర్ మునిస్వామి

గుత్తి, జనవరి 30 ప్రభాతవార్త



అసిస్టెంట్ కమీషనర్ మాట్లాడుతున్న దృశ్యం

అన్ని ప్రభుత్వ విభాగాల సంబంధిత అధికారులతో ఎక్సైజ్‌శాఖ సమన్వయం చేసుకుని నాటుసారా రహిత సమాజం కోసం కృషి చేస్తామని ఎక్సైజ్ శాఖ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ మునిస్వామి పేర్కొన్నారు. గురువారం ఆయన గుత్తిలో పర్యటించారు. ఈ సందర్భంగా కళ్లు దుకాణాలను, పలు మద్యం షాపులను తనిఖీ చేశారు. అనంతరం ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నాటుసారాను నిర్మూలించేందుకు నవోదయం 2.0 పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం మేరకు ఎంపిక చేసిన గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తామన్నారు. సారా తయారీ, విక్రయాల వ్యవహారంలో జిల్లా వ్యాప్తంగా 105 గ్రామాలను గుర్తించామన్నారు. మూడు క్యాటగిరీలుగా ఆయా గ్రామాలోన్లసంబంధిత శాఖల అధికారులు స్వచ్ఛంధ సంస్థలు సమిష్టిగా గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. నాటుసారా తయారీదారుల్లో చైతన్యాన్ని నింపేందుకు అవగాహన కల్పిస్తామన్నారు. వారిలో వ్యక్తిగతంగా వున్న నైపుణ్యత మేరకు వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. వారిలో మార్పు రాని పక్షంలో పిడి యాక్ట్ ప్రయోగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సిఐ మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల మండలానికి కార్పోరేషన్ల ద్వారా 76 యూనిట్లు మంజూరు

-కాపులకు 10, బిసిలకు 62, ఈబిసి కింద 4 కార్పోరేషన్లకు గ్రీన్‌సిగ్నల్

-ఫిబ్రవరి 7లోపు దరఖాస్తు చేసుకోవాలి

-గోరంట్ల ఎంపిడిఓ నరేంద్రకుమార్



ఎంపిపిఓ నరేంద్రకుమార్

గోరంట్ల, జనవరి 30 ప్రభాతవార్త

గోరంట్ల మండలం సంబంధించి వివిధ ప్రభుత్వ కార్పోరేషన్ కింద మండలంలోని 5 ప్రాంతాల్లో గల 4 రకాల బ్యాంకుల్లో కాపు, బిసిలోని వర్గాలు, ఈబిసి కింద కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణులకు 76 యూనిట్లు మంజూరైనట్లు గోరంట్ల ఎంపిడిఓ నరేంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కార్పోరేషన్ల ద్వారా మంజూరైన 76 యూనిట్ల వివరాలను వెల్లడించారు.

**కాపు కార్పోరేషన్‌కు 10 యూనిట్లు మంజూరు :** గోరంట్ల మండలంలోని బలిజలకు కాపు కార్పోరేషన్ ద్వారా రుణాల మంజూరుకై రాష్ట్ర ప్రభుత్వం 10 యూనిట్లు మంజూరు చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు. ఇందులో భాగంగా బూదిలి గ్రామీణ బ్యాంకు 01, గోరంట్ల గ్రామీణ బ్యాంకుకు 01, గౌనివారిపల్లి గ్రామీణ బ్యాంకుకు 01, వానవోలు గ్రామీణ బ్యాంకుకు 01, గోరంట్ల కెనరా బ్యాంకుకు 02, పాలసముద్రం కెనరా బ్యాంకుకు 01, గోరంట్ల కరూర్ వైశ్యబ్యాంకుకు 01, గోరంట్ల స్టేట్‌బ్యాంక్‌కు 02 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు.

**బిసి కార్పోరేషన్ కింద 62 యూనిట్లు మంజూరు :** మండలంలోని బూదిలి గ్రామీణ బ్యాంకుకు 08, గోరంట్ల గ్రామీణ బ్యాంకుకు 10, గౌనివారిపల్లి గ్రామీణ బ్యాంకుకు 08, వానవోలు గ్రామీణ బ్యాంకుకు 07, గోరంట్ల కెనరా బ్యాంకుకు 09, పాలసముద్రం కెనరా బ్యాంకుకు 05, గోరంట్ల కరూర్ వైశ్యబ్యాంక్‌కు 06, గోరంట్ల స్టేట్‌బ్యాంక్‌కు 09 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు.

**ఈబిసి యాక్షన్ ప్లాన్ కింద 04 యూనిట్లు మంజూరు :** ఈబిసి యాక్షన్ ప్లాన్ కింద గోరంట్ల మండలానికి 04 యూనిట్లు మంజూరయ్యాయని ఇందులో భాగంగా పాలసముద్రం కెనరా బ్యాంకుకు 01, గోరంట్ల కెనరా బ్యాంకుకు 01, గోరంట్ల స్టేట్‌బ్యాంక్‌కు 01, గోరంట్ల గ్రామీణ బ్యాంకుకు 01 మంజూరైనట్లు తెలిపారు. ఈబిసి కింద మంజూరైన యూనిట్లకు సంబంధించి కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ కులాల వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు ఫిబ్రవరి 7 ఆఖరి తేదీ :** ఫిబ్రవరి 7వతేదీలోపు దరఖాస్తులకు గడువు ముగుస్తుందని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కార్పోరేషన్ల ద్వారా మంజూరైన యూనిట్లకు వివిధ రకాల వ్యాపారాల కింద దరఖాస్తు చేసుకోవాలని యూనిట్ కాస్ట్ 1.50 లక్షల నుండి 2 లక్షల వరకు వుంటుందని, మంజూరయ్యే యూనిట్ కాస్ట్‌లో 50 శాతం ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేస్తుందని మిగిలిన 50 శాతం లబ్దిదారుడు తన వాటాగా పెట్టుబడి పెట్టాల్సి వుంటుందని ఆయన తెలిపారు. ప్రధానంగా మంజూరైన బిసి కార్పోరేషన్ లోన్లకు సంబంధించి మూడు స్లాబుల్‌గా విభజించారని ఆయన తెలిపారు.

## నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచారు

-హామీలు అమలు చేసేదాకా ప్రజల పక్షాన పోరాడుతాం

-సంక్షేమానికి డబ్బులు లేవనడం ప్రజలను వంచించడమే

-చంద్రబాబు మంచి చేసే నాయకుడు కాదు

-వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి

గుంతకల్లు, జనవరి 30 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నైరుతిరెడ్డి

మంచి చేస్తారని నమ్మి ఓట్లు వేసిన ప్రజలను నట్టేట ముంచారని వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు, మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దాకా ప్రజల పక్షాన పోరాడుతామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంచి చేసే నాయకుడు కాదని ధ్వజమెత్తారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని ప్రజలను నమ్మించి 8 నెలలు గడవకముందే డబ్బులు లేవనడం వారిని వంచించడమేనన్నారు. ప్రతి ఎన్నికల ముందు ప్రజలను నమ్మించి మోసం చేయడం చంద్రబాబు నైజమన్నారు. రాష్ట్రంలో దాడులు, అమ్మాయిలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. నారాయణ కళాశాలలో జరిగిన విద్యార్థుల ఆత్మహత్యలపై ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పందించకపోవడం బాధాకరమన్నారు. నాయకులు రెడ్‌బుక్కు అమలు చేయడంలో వున్న శ్రద్ధ సంక్షేమ పథకాలపై లేదన్నారు. గత వైకాపా పాలనలో మూడేళ్లు కరోనా వచ్చి ఆర్థికనపరిస్థితి బాగోలేకపోయినా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని గుర్తు చేశారు. జరుగుతున్న పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. మాజీ మున్సిపల్‌చైర్మన్ జింకల రామాంజనేయులు మాట్లాడుతూ మీడియా ప్రతినిధులపై ఓ ప్రజాప్రతినిధి బెదిరింపులకు దిగడం మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను ఉద్దేశించి అన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు లేవని, పత్రికాస్వేచ్ఛను హరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసులు ఏకపక్ష దోరణితో వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ఎస్‌వీఆర్ మోహన్, కౌన్సిలర్లు లింగన్న, చాంద్‌బాష, నాయకులు, యల్లప్ప, గిడ్డమాబు, తిక్కస్వామి, యూత్ విభాగం అధ్యక్షులు అబ్దుల్‌బాసిద్, ఖలీల్, షాబుద్దీన్, పాల్గొన్నారు.

## అవొపా ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు

గోరంట్ల, జనవరి 30 ప్రభాతవార్త



గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గోరంట్ల పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో వున్న మహాత్మాగాంధీ విగ్రహానికి గురువారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ విభాగం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అవొపా గౌరవాధ్యక్షులు సుకుమార్‌గుప్తా మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో గాంధీజీ అహింస అనే ఆయుధంతో ముందుకు వెళ్లి మనకు స్వాతంత్ర్యం తీసుకరావడం జరిగిందన్నారు. ఆయన ఒక ఆర్యవైశ్యునిగా మన ఆర్యవైశ్య కులం గర్వించతగ్గ గొప్ప మహానుభావుడని ఆయనకు మనం ఎల్లప్పుడూ రుణపడి వున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అవొపా అధ్యక్షులు శబరీష్, అడ్వైజర్ బైసాని రాజేష్, సెక్రటరీ రవితేజ, ట్రెజరర్ ఉపాధ్యాయులు రమేష్, ఫణీంద్ర, ఆవోపా కమిటీ మెంబర్లు బాలాజీ, కిష్టయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు అంబటి తిరుపాల్, బైసాని వెంకటేష్, ఆర్యవైశ్య యువ నాయకులు బైసాని రఘు, ఉపాధ్యాయులు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# జీడిపల్లి రిజర్వాయర్ నుండి చెరువులకు సాగునీరు అందించే పథకం ప్రారంభించకపోతే జూన్ నుండి పాదయాత్ర

- కళ్యాణదుర్గం రైతులతో కలిసి ప్రజా ఉద్యమం - ఇది మంచి ప్రభుత్వం కాదు ముంచిన ప్రభుత్వం
- కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఘాటు విమర్శలు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం, జనవరి 30 ప్రభాత వార్త**

ఎన్నికలలో జీడిపల్లి రిజర్వాయర్ నుండి కళ్యాణదుర్గం 114 చెరువులకు సాగునీరు అందిస్తామని నాటి కాంట్రాక్టర్ ప్రకటించారని ఆయన మాటలు విశ్వసించి ఎన్నికలలో అనూహ్యమైన విజయాన్ని అందించారని, అయితే జూన్ మాసం వరకు అవకాశమిచ్చి పనులు ప్రారంభించక పోతే రైతులతో కలసి పాదయాత్ర చేస్తానని కళ్యాణదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీడిపల్లి రిజర్వాయర్ నుండి కళ్యాణదుర్గం చెరువులకు నీరు అందించే కాంట్రాక్ట్ తీసుకున్న కాంట్రాక్టర్ అభ్యర్థి కావడంతో ఆయన మాటలు విశ్వసించి జనం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కాదని, చెరువులకు నీరు వస్తే చాలని, తమ కరువు జీవితాలు బాగుపడతాయని, ఎంతో విశ్వాసంతో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారని అన్నారు. అయితే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 మాసాలు గడిచినా, పనులు ప్రారంభం కాలేదని, జూన్ మాసం వరకు అవకాశమిచ్చి పనులు ప్రారంభించక పోతే పాదయాత్రతో ప్రజా ఉద్యమం చేస్తామని ఆయన తెలిపారు. ఇది మంచి ప్రభుత్వమని గొప్పలు చెప్పుకున్న టిడిపి కూటమి ప్రభుత్వం ముంచే ప్రభుత్వంగా మారిందని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ పథకాలతో అబద్ధాలు గొప్పగా ప్రచారం చేసుకొని, ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారని, అధికారంలోకి వచ్చినా, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేకపోయారని విమర్శించారు. కేవలం మాటలతో మభ్యపెడుతున్నారని, ఇది మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని ఆయన మండిపడ్డారు. ఎన్నికల సమయంలో పిల్లలను చూపించి, నీకు 18వేలు,నీకు 18వేలు,నీకు 18వేలంటూ అంటూ ప్రచారం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. సూపర్ సెక్స్ పథకాలు అమలు చేయకపోతే కాలర్ పట్టుకుని అడగంటంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పేర్కొన్నారని ఉటంకించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తాము మంజూరు చేసిన నిధులతోనే నేడు రహదారులు నిర్మిస్తున్నారని అన్నారు. గుంతల రోడ్ల పక్కన ఫోటోలు తీయించుకున్న జనసైనికులు తమ ప్రభుత్వాన్ని విమర్శించారని, ఇప్పుడు కూడా రోడ్లు గుంతలమయంగానే ఉన్నాయని జనసైనికులు స్పందించాలని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్రహ్మసముద్రం జెడ్పిటిసిని సస్పెండ్ చేసిన అంశాన్ని ఆయన ప్రస్తావిస్తూ, తమ పార్టీకి చెందిన జడ్పిటిసి ని పక్కన కూర్చోబెట్టు కోవడం ఏమిటని, ఆమెతో పదవికి రాజీనామా చేయించి, పార్టీలోకి చేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్, న్యాయవాది, లీగల్ కోఆర్డినేటర్ హనుమంత రెడ్డి, మునిసిపల్ ఇంచార్జ్ ఈడిగ సుధీర్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీలర్లు సమయానికి డిడిలు కట్టాలి.. సరుకులు అందించాలి - తహశీల్దారు


తహశీల్దారుకు సన్మానం చేస్తున్న దృశ్యం

**అగళి, జనవరి 30 ప్రభాతవార్త**

చౌక డిపో డీలర్లు సరైన సమయంలో డిడిలు చెల్లించి ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించాలని తహశీల్దారు సుబ్బారావు, సిఎస్డిటి భృగ్యామ్మ, సీనియర్ సహాయకులు గుర్రన్న అన్నారు. తహశీల్దారు కార్యాలయంలో డీలర్లతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. 1వ తేది నుంచి క్రమం తప్పకుండా కార్డు దారులకు ప్రభుత్వం అందించే నిత్యావసర వస్తువులను అందజేయాలని తెలిపారు.

## ఆర్డిఓ విస్తృత తనిఖీ

- సచివాలయం తనిఖీకి వెళ్లగా ఆరు మందికిగాను ఒక్క విఆర్ఓ ఉన్నాడు
- అరగంట తర్వాత ముగ్గురు వచ్చారు


సచివాలయంలో ఆకస్మిక తనిఖీ చేస్తున్న ఆర్డిఓ

**అగళి, జనవరి 30 ప్రభాతవార్త**

పెనుకొండ ఆర్డిఓ ఆనంద్‌కుమార్ అగళి మండలంలో గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇరిగేపల్లి సచివాలయానికి ఆకస్మిక తనిఖీకి వెళ్లగా ఇరిగేపల్లి సచివాలయంలో అక్కడ పని చేస్తున్న విఆర్ఓ వరలక్ష్మి మాత్రం ఉన్నారు. సచివాలయంలో ఆనంద్‌కుమార్ ప్రశాంతంగా అరగంట కూర్చున్నారు. అనంతరం విఆర్ఓ వరలక్ష్మి ఒక్కొక్క ఉద్యోగికి ఫోన్‌లో సమాచారం అందించగా ఒక్కొక్కరిగా హాజరయ్యారు. అందులో డిజిటల్ అసిస్టెంట్ లీవ్‌పై వెళ్లగా వెటర్నరీ అసిస్టెంట్ ఎంతకీ రాలేదు. ఆర్డిఓ ఆకస్మిక తనిఖీకివచ్చి ఉద్యోగులకోసం వేచిచూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఒక్కొక్కరిగా వచ్చిన అనంతరం వారితో సచివాలయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరుపట్టీని పరిశీలించారు. మధ్యాహ్నంవచ్చినా ఇలా సచివాలయం సిబ్బంది లేకపోవడంతో ఆర్డిఓ అవాక్కయ్యారు. అగళి మండలంలో సువర్ణముఖి ఉండటంమూలంగా ఇక్కడ ఇసుక కర్ణాటకప్రాంతానికి తరలకుండా ఉండేందుకు గత 15రోజులక్రితం ఆర్డిఓ,డిఎస్‌పిలు కలిసి చెక్‌పోస్టులను ఏర్పాటుచేశారు. సదరు చెక్‌పోస్టులను నందరాజనపల్లి, కదిరేపల్లి చెక్‌పోస్టులను ఆర్డిఓ పరిశీలించారు. వీరి వెంట తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, విఆర్ఓ వరలక్ష్మి మిగతా ఉద్యోగులు ఉన్నారు.

## సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

**బత్తలపల్లి, జనవరి 30 ప్రభాతవార్త**

బీసీ కార్పొరేషన్ కింద సబ్సిడీ రుణాలు పొందేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ నరసింహనాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 202425 సంవత్సరానికి సంబంధించిన బీసీ కార్పొరేషన్ ఇచ్చే సబ్సిడీ రుణాల కోసం బీసీలు, ఈబీసీలు ఈ నెల 30వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే నెల 7వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. సచివాలయాల్లో ఓబీఎంఎంఎస్ పోర్టల్లో, దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని బీసీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

## రోడ్డు నియమాలు పాటించండి

**బత్తలపల్లి జనవరి 30 ప్రభాతవార్త**

వాహనాలకు సంబంధించిన రికార్డులతోపాటు రోడ్డునియమాలను పాటించాలని, తనిఖీలు నిర్వహించినప్పుడు వాహనాల రికార్డులు లేకపోయినా జరిమానాలు తప్పవని ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ లు అన్నారు. గురువారం సాయంత్రం జాతీయ రహదారిపైన. బత్తలపల్లి కూడలిలో సిబ్బందితో కలిసి వారు వాహనాల తనిఖీలు చేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ రోడ్డు నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చునని. రోడ్డు భద్రత మన అందరి బాధ్యతని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు తమ సిబ్బందితో నిత్యం వాహనాలను తనిఖీ చేస్తుంటామని, వాహన డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆదేశాలు ఇస్తున్నామన్నారు. ఈ తనిఖీలలో ఏఎస్ఐలు సోమశేఖర మూర్తి, తిరుపాలు, విజయ్ కుమార్, రమేష్ లు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు

-ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రాజు

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**

ఎంఆర్‌పీఎస్ ఫిబ్రవరి 7వతేదీన హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లక్ష డప్పులు, వేలగొంతులు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు ఎంఆర్‌పీఎస్ ఉరవకొండతాలుకా కమిటీప్రకటించింది. గురువారం ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజు, తాలుకా అధ్యక్షుడు రాంపురం చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఉరవకొండ తాలుకా నుండి మాదిగలు పెద్దఎత్తున హైదరాబాద్‌కు తరలి రావాలని పిలుపునిచ్చారు. మాదిగల బాగుకోసం పోరాడుతున్న పెద్దలకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధు పిలుపు

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**

నారాయణ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్న డిమాండ్‌తో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధు పిలుపునిచ్చారు. గురువారం ఆయన ఉరవకొండలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. అనంతపురం నగరంలో 10 రోజుల క్రితం నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే వ్యక్తి మూడంతస్తుల భవనంపై నుండి దూకి ఆత్మహత్య చేసుకోవడానికి కళాశాల యాజమాన్యం ఫీజుల వేధింపులే కారణమన్నారు. ఫీజుల ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే పోలీసులు ఇప్పటి వరకు కళాశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయలేదని వాపోయారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ఆర్థిక, బీసీ, ఆరోగ్య శాఖామంత్రులు ఉండగా ఈ ఘటనపై నోరు మెదపడంలేదన్నారు. నారాయణ విద్యాసంస్థల అధినేత నారాయణ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి ఆత్మహత్య ఘటనపై ఉదాశీనంగా వ్యవహరిస్తోందని మండి పడ్డారు. కళాశాలలో ఏం జరిగిందనే విషయమై వాస్తవ నివేదికను ప్రభుత్వానికి అందించకుండా కళాశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్న ఆర్ఐఓ వెంకటరమణను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ ఉరవకొండ అధ్యక్ష, కార్యదర్శులు నందు, హరూన్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించండి

-మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి


మంత్రి పయ్యావుల కేశవ్‌కు సమస్యలు వివరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందించారు. డ్రిప్, స్ప్రింక్లర్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన గురువారం ఉరవకొండకు రాగా ఆయన్ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఉరవకొండలో ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు నూతన సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, చిన్నముష్టూరు గ్రామంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు నూతన రోడ్డును ఏర్పాటు చేయాలని, ఆగిపోయిన నాడు-నేడు పనులు పూర్తి చేయాలని, శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు నూతన భవనాలను నిర్మించాలని, జూనియర్ కళాశాలలో ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులు ప్రవేశ పెట్టాలని, ఖాళీగావున్న బోధన పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధు, నాయకులు హరున్ రషీద్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మైలారంపల్లి గ్రామంలో వరిగడ్డివాము దగ్ధం

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**


వరి గడ్డి వాముకు అంటుకున్న మంటలను ఆర్పుతున్న దృశ్యం

మండల పరిధిలోని మైలారంపల్లి గ్రామంలో గురువారం ఉదయం వరి గడ్డివాముకు నిప్పంటుకొని దగ్ధం కావడంతో గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులుకు 50వేల రూపాయలు ఆస్థినష్టం జరిగింది. గడ్డి వాముల పైనుండి వెళ్లిన విద్యుత్ తీగలు షార్ట్ కావడంతో నిప్పు రవ్వలు గడ్డివామిపై పడటంతో మంటలు చెలరేగాయి. గమనించిన రైతు మంటలను ఆర్పుతూనే ఉరవకొండ అగ్నిమాప కశాఖకు సమాచారం అందించడంతో అగ్నిమాపక అధికారి భీమలింగయ్య ఆధ్వర్యంలో సిబ్బంది అగ్నిమాపక వాహనంతో గ్రామానికి చేరుకొని మంటలు చుట్టుప్రక్కలకు వ్యాపించకుండా అదుపు చేశారు. కాగా మధ్యాన్నం వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంవద్దగల హంద్రీనీవా పంప్‌హౌస్‌కు వెళ్లే మార్గంలో ఎండు గడ్డికు నిప్పంటుకోగా అగ్నిమాపక దళం అక్కడికి చేరుకొని మండలను అదుపు చేసింది. గొర్రెల కాపరులెవరో గడ్డికు నిప్పంటించి ఉంటారని ప్రాధమికంగా నిర్ధారించారు.

## విగ్రహాల ఆవిష్కరణను విజయవంతం చేయండి

**గుంతకల్లు, జనవరి 30 ప్రభాతవార్త**

ఫిబ్రవరి 1వతేదీ శనివారం పట్టణంలోని శ్రీశంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల ఆవరణలో మాజీ జెడ్పి చైర్మన్ స్వర్గీయ కెసి నారాయణ, ఎడ్యుకేషనల్ సొసైటీ మాజీ చైర్మన్ డిఎ నెట్టప్పల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. విద్యాభివృద్ధికి వారు ఎనలేని కృషి చేశారని ఆయన గుర్తు చేశారు.

## జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలు స్ఫూర్తిదాయకం మంత్రి సవిత

**పెనుకొండ జనవరి 30 ప్రభాతవార్త**


మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తున్న మంత్రి సవిత

మహాత్మా గాంధీ అడగజాడలు యువతకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి శాఖ మంత్రి సంజీవరెడ్డి గారి సవిత అన్నారు పట్టణంలో గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలలో ఆమె మాట్లాడారు, దేశానికి స్వాతంత్రం తీసుకు రావడానికి ఎంతో మందికి స్ఫూర్తి, నింపారని, శాంతి అహింస అనేనినాదంతో తెల్లవాళ్ళను ప్రాలదోలి, భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్రంఅందించారన్నారు, ప్రతి ఒక్కరు గాంధీజీ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ తెలుగుదేశం నాయకులు తివేంద్ర శ్రీనివాసులు నంజుండ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ముఖ్యమంత్రిని ఆహ్వానించండి

-మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి కోరిన బంజారా నాయకులు


మంత్రి పయ్యావుల కేశవ్‌తో మాట్లాడుతున్న బంజారా నాయకులు

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**

ఫిబ్రవరి 14, 15 తేదీల్లో జరిగే బంజారాల ఆరాధ్య దైవమైన సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆహ్వానించాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను బంజారాసంఘం జాతీయఉపాధ్యక్షులు, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె.కేశవనాయక్‌కోరారు. గురువారం జిల్లాకేంద్రం అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిను ఆయన ఇతర ప్రతినిధులతో కలిసారు. ముఖ్యమంత్రి ఉత్సవాలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని మీచొరవ కారణంగా ఉత్సవాలకు ప్రభుత్వంద్వారా 50లక్షల రూపాయలు కేటాయించినందుకు కృతజ్ఞతలు చెప్పుకునే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తులసీదాస్ నాయక్, నంగరేర్ నాయక్, ఎస్.కె.సుబ్రమణ్యం నాయక్, బండి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో 1,000 లీటర్ల సామర్థ్యంగల ఆర్ఓ వాటర్ ప్లాంటు

-వైద్యాధికారితో కలిసి లాంఛనంగా ప్రారంభించిన రెన్యూ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ -సామాజిక సేవలో భాగంగా రోగుల కోసం 100 దుప్పట్లు అప్పగించిన కంపెనీ ప్రతినిధులు


1000 లీటర్ల సామర్థ్యంగల ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి లేఖను వైద్యాధికారికు అందిస్తున్న రెన్యూ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**

రెన్యూ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం 1,000 లీటర్ల సామర్థ్యంగల ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసింది. గురువారం ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరితో కలిసి కంపెనీ ఎస్‌బీడీ, పాలసీ అఫైర్స్ మేనేజర్ అంచ ప్రసాద్, అడ్మినిస్ట్రేషన్, సెక్యూరిటీ డిప్యూటీ


రోగుల కోసం 100 దుప్పట్లను అందజేస్తున్న దృశ్యం

మేనేజర్ అనీల్‌కుమార్, మేనేజర్ ముతు రామన్, నింబగల్లు సైట్ మేనేజర్ ఓమ్ ప్రవీన్ పూజా కార్యక్రమాల అనంతరం రిబ్బన్ కత్తిరించి ఆర్ఓ ప్లాంటును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగుల కోసం 100 దుప్పట్లను వారు వైద్యాధికారికి అప్పగించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కంపెనీ రోగుల సౌకర్యార్థం ఈ సౌకర్యాలను కల్పించిందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి మాట్లాడుతూ రెన్యూ కంపెనీ ఇదివరకే ఆసుపత్రికు 30 ఇనుప కుర్చీలను, రాత్రిళ్ళు వెలుగుల కోసం 5 సోలార్ లైట్లను ఏర్పాటు చేయించిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి హెడ్ నర్సు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత వ్యక్తికి కొంత సాయం

-కురుబ నారాయణస్వామి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేత

**గోరంట్ల, జనవరి 30 ప్రభాతవార్త**


ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల మండలం ఎర్రయ్యగారిపల్లికి చెందిన కురుబ బెల్లం అక్కులప్ప భార్యకు అనారోగ్య పరిస్థితి కారణంగా వారం రోజుల క్రితం ఆపరేషన్ జరిగింది. విషయం తెలుసుకున్న గోరంట్ల మండల కురుబ సంఘం పెద్దలు వారి ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. కురుబ సంఘం తరుపున వారికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.నారాయణస్వామి, కె.తేజశ్వర్‌గౌడ్, కొటే రమేష్, కె.సూర్యనారాయణ, కె.నాగరాజు, కురుమల శ్రీనివాసులు, కె.రాము, ఎన్.నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌విజిఎం లో రోడ్డు భద్రత పై అవగాహన

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 30 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ యువరాజు

ఎస్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏనిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామరెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటటి యువ రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజల్లో కూడా మీ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథులుగా వచ్చిన కళ్యాణదుర్గం పట్టణ సీఐ యువరాజు మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరి ఎదుకనకగా మీరు సమాజంలో చైతన్యవంతమైన వర్గం మీ ద్వారా మీ కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కన ఉన్న వారికి మరియు మీలాంటి యువతలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కావున లైసెన్స్ లేకుండా బండ్లు నడపడం, హెల్మెంట్ లేకుండా, మత్తు పదార్థాలు సేవించి వాహనం నడపడం నేరమన్నారు. సైబర్ నేరాల పైన, ర్యాగింగ్, మత్తు పదార్థాలకు బానిసలుగా కాకుండా నేటి యువత జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ లహరి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో చనిపోయే వాళ్ల ఎక్కువగా 18 నుండి 40సంవత్సరాల్లోపు యువతే అఎక్కువన్నారు. అందులోనూ బైక్‌లో హెల్మెట్ లేకుండా, సీటు బెల్టు పెట్టుకోకుండా ప్రయాణం చేయడంవల్ల ప్రతి రోజు దేశవ్యాప్తంగా 474మంది మరణిస్తున్నారంటే 3నిమిషాలకు ఒకరు రోడ్డుప్రమాదాలు మరణిస్తున్నారన్నారు. కావున విద్యార్థులు తప్పనిసరిగా మీరు ఈ నియమాలనుపాటించి, మీ కుటుంబ సభ్యులకు, మీ చుట్టూ ఉన్న వారికి అవగాహన కల్పించాలని, మీరు కూడా రహదారి భద్రతా నియమాలు పాటించాలని తెలియజేశారు. అనంతరం రహదారిభద్రతా ప్రతిజ్ఞచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శేషయ్య, ఎన్ఎస్ఎస్ పిఓలు డాక్టర్ కె.శ్రీధర్, రవిశంకర్, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డిపో సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.. ఏపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనియన్

**రాయదుర్గం, జనవరి 30 ప్రభాతవార్త:**


వినతిపత్రం అందిస్తున్న ఏపిపిటిడి నేషనల్ మజ్దూర్ నాయకులు

డిపో నందు గత కొన్ని నెలలుగా అపరిష్కృతంగా నెల కొనియున్న సమస్యలను సత్వరమే పరిష్కరించి, ఉద్యోగులలో ఉన్న అశాంతిని తొలగించి, ఉద్యోగుల మధ్య పారిశ్రామిక సంబంధాలు మెరుగుపరచాలని రాయదుర్గం డిపో మేనేజర్ జె.శ్రీనివాససరావుకు దాదాపు 20 డిమాండ్లతో నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ డిపో కమిటి ఆధ్వర్యంలో గురువారం మెమోరాండం అందించారు. అనంతరం రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ ఎం.సిద్దేశ్వర్లు, రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.దామోదర్, డిపో ప్రెసిడెంట్ జిలాన్, డిపో కార్యదర్శి హెచ్.తిప్పేస్వామి, గ్యారేజ్ కార్యదర్శి సతీష్‌కుమార్, గ్యారేజ్ ప్రెసిడెంట్ దూద్‌పీరా, ప్రధాన కార్యదర్శి నఫీజ్, సీనియర్ నాయకులు బి.ఎర్రిస్వామి, పి.రామాంజిని, కేవిస్ వలీ, కే.గంగాధర, డిఆర్ చంద్ర, పి.రమణయ్య, జిఎల్ రామాంజినేయులు, ఎస్ఎన్. రసూల్, జి.లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్ తదితరులు మాట్లడుతూ ప్రధాన సమస్యలైన డ్రైవర్, కండక్టర్ల నూతన డ్యూటి చార్ట్‌లు వేయాలని, సంస్థ నందు ఉద్యోగుల భద్రతకు సంబంధించి 1/19సర్కులర్‌ను అమలు చేయాలని, 1/19సర్కులర్‌కు విరుద్దంగా ఉద్యోగులకు ఇచ్చిన చార్జీ సీట్లను రద్దు చేయాలని, ఉద్యోగులకు రావాల్సిన ఇంక్రిమెంట్లను సకాలంలో కలపాలని, డిపో నందు రద్దుచేసిన బళ్లారి-కర్నూలు రెండు ఎక్స్‌ప్రెస్ సర్వీసులను పునరుద్దరించాలని, ఏటిబి-3 సర్వీస్‌కు రూట్ సర్వేచేసి సరైన ఓటి అలవెన్స్ ఇవ్వాలనే తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**గుంతకల్లు, జనవరి 30 ప్రభాతవార్త**


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న శ్రీనివాసులు

ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరు నగరంలో జరగనున్న సిపిఎం పార్టీ 27వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైకు ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మహాసభలకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన బైకుర్యాలీ పట్టణ ప్రధానకూడళ్ల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మారుతిప్రసాద్, నాయకులు సాకే నాగరాజు, జగ్గలి రమేష్, సురేంద్రబాబు, అబ్దుల్లా, జగదీష్, షాషా, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ కి ప్రజాసంఘాల నివాళి

**కళ్యాణదుర్గం, జనవరి 30 ప్రభాతవార్త**


జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పిస్తున్న ప్రజా సంఘాలు

జాతిపిత మహాత్మా గాంధీ అహింసా వాదంతో దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో జాతిని ఏకతాటిపై నడిపించిన మహా నేతని అంటరానితనాన్ని నిర్మూలించాలని పేర్కొన్న మహాత్ముని ఆశయాలను కొనసాగించేందుకు అందరూ ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిషోర్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పగడాల మల్లికార్జున, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు గొంచిక మల్లికార్జున, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, బిఎస్ఎన్ఎల్ అధికారి నారాయణ, జనసేన నాయకులు రూహుల్లా, టిడిపి నాయకుడు హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానించి జై కిసాన్ ఫౌండేషన్

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ ఘనంగా సన్మానించారు. మంత్రి గురువారం ఉరవకొండలో ఏపీఎంఐపీ ద్వారా డ్రిప్, స్ప్రింక్లర్ల పంపిణీ కార్యక్రమంను ప్రారంభించిన అనంతరం మంత్రిను కలిసిన నాగమల్లి ఓబులేష్ ఆయనకు షాలువాకప్పి పూలమాలవేసి తలపాగతో సన్మానించి నియోజకవర్గంలోని 315 మంది రైతులకు 80శాతం రాయితీతో డ్రిప్, స్ప్రింక్లర్లు పంపిణీ చేసినందుకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ చైర్మెన్ నాగమల్లి అక్రాంత్ రుషి, ప్రతినిధులు చరణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

